క్లుప్తంగా

ఆర్మూర్‌లో లోక్ అదాలత్



ఆర్మూర్: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం మండల న్యాయసేవ అధికార చైర్‌పర్సన్, సీనియర్ సివిజల్ జడ్జి నసీమ్ సుల్తానా ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా సివిల్ కేసు 1, ప్రిన్సిపాల్ జూనియర్ కోర్టుకు సంబంధించిన క్రిమినల్ కేసులు 12, ఆడిషనల్ కోర్టు సంబంధించిన 27 క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు 22, బ్యాంక్ రికవరి పీఎల్‌సీ 55 పరిష్కరమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. కోర్టు పర్యవేక్షకుడు సూర్య ప్రభాకర్, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు కొండి పవన్‌కుమార్, జక్కుల శ్రీధర్; తలారీ పోచన్న పాల్గొన్నారు.

బడి నిర్మాణ పనుల పరిశీలన



మాక్లూర్: మండల కేంద్రంలో కొనసాగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, సర్పంచ్ అశోక్‌రావు పరిశీలించారు. జూన్ నాటికి పాఠశాల ప్రారంభించుకునేలా పనులను పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్‌కు వారు సూచించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకుడు లక్ష్మీనారాయణ, గ్రామస్తులు ఉన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ప్రారంభం



రుద్రూర్ (కోటగిరి): మండల కేంద్రంలో లబ్ధిదారులు నిర్మించుకున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను శనివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. జెడ్పీటీసీ శంకర్ పటేల్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో చైర్మన్ సిద్దు, ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హమిద్, రైతు సమితి కన్వీనర్ కిశోర్ బాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు



బోధన్: బోధన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం 55వ రోజు కొనసాగుతున్నాయి. దీక్షలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివ కుమార్, అమ్దాపూర్ యువకులు చరణ్, సోహెల్‌ఖాన్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

బోధన్: నియోజకవర్గం పరిధిలోని ఐదు గ్రామాల్లోని మైనార్టీ స్మశాన వాటికలు, దర్గాల అభివృద్ధి పనులకు మైనార్టీ వెల్ఫేర్ శాఖ ద్వారా నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో తెలిపారు. నవీపేట మండలాలోని బినోలా దర్గా మరమ్మతులకు రూ. 17లక్షలు, నాడాపూర్ శ్మశాన వాటిక మరమ్మతులకు రూ. 3లక్షల 50వేలు, పోతంగల్ మైనార్టీ శ్మశాన వాటికకు రూ.5లక్షలు, పెగడాపల్లి శ్మశాన వాటికకు రూ. 5లక్షలు, భవానీపేట్ దర్గా అభివృద్ధికి రూ. 5లక్షలు నిధులు మంజూరైనట్టు పేర్కొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



భీమ్‌గల్: మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు శనివారం భీమ్‌గల్ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల 7వేలు విరాళంగా ఇచ్చారు. ఈసందర్భంగా ఎస్‌ఐ రాజ్ భరత్ రెడ్డి మాట్లాడుతూ.. భీమ్‌గల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సులపై రాయితీ

ఆర్మూర్‌టౌన్: శుభకార్యాలకు తీసుకువెళ్లే అద్దె బస్సులపై టీఎస్ ఆర్టీసీ 10శాతం రాయితీ కల్పిస్తుందని ఆర్మూర్ డిపో మేనేజర్ కవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అన్ని రకాల బస్ సర్వీస్‌లపై 10 శాతం రాయితీ జూన్ 30వరకు అందిస్తున్నట్లు తెలిపారు.బస్సులను వెబ్‌సెట్‌లో బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

ఆస్తి పన్ను చెల్లించకుంటే సీజ్

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్
- నగరంలో కొనసాగుతున్న తనిఖీలు



తిలక్‌గార్డెన్‌లోని ఓ షాపింగ్‌కాంప్లెక్స్‌ను సీజ్ చేస్తున్న ఆర్ఐ నరేందర్, మున్సిపల్ సిబ్బంది

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆస్తి పన్ను చెల్లించకుంటే దుకాణాలు సీజ్ చేస్తామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్ తెలిపారు. నగరంలో శనివారం ఆయన మొండి బకాయిలు ఉన్న దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. పన్నులు చెల్లించని పలు దుకాణాలను సీజ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క రోజే సుమారు రూ. 15లక్షల వరకు ఆస్తి పన్ను వసూలు చేశామన్నారు. నిర్ణీత గడువులోగా ప్రజలు ఆస్తి పన్ను చెల్లించి, నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. నగరంలో ఇప్పటి వరకు దుకాణాలకు సంబంధించి రూ. 3కోట్ల వరకు ఆస్తి పన్ను వసూలు చేశారు. 75 దుకాణాలను సీజ్ చేశారు. ఆస్తి పన్ను వసూలు విషయంలో పకడ్బందీగా ఉంటామని తెలిపారు. ఎవరైనా కట్టకుంటే దుకాణాలు సీజ్ చేస్తామని తెలిపారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పిస్తున్న నాయకులు

ధర్పల్లి (సిరికొండ): బీజేపీతోనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ రూరల్ ఇన్‌చార్జి కులచారి దినేష్ అన్నారు. సిరికొండ మండలంలోని రావుట్ల, న్యావనంది, చిన్న వాల్గొట్, పెద్ద వాల్గొట్, కొండూరు గ్రామాలలో శనివారం బీజేపీ భరోసా సంకల్ప యాత్రలో భాగంగా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలు నిర్వహించారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పాలన అంతమే లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళుతుందని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. నాయకులు కంచెట్టి గంగాధర్, రాజేష్, రాజేశ్వర్, సంద్రా శంకర్, గోవింద్, రంజిత్ పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగులకు అభినందన



ధర్పల్లి(సిరికొండ): సిరికొండ మండలంలోని రావుట్ల, మైలారం గ్రామానికి చెందిన యువకులు గడ్డల సీహెల్, దేశెట్టి అరుణ్ కుమార్ సూర్యాపేటలో జరిగిన ఆర్మీ ర్యాలీలో ఉత్తీర్ణత సాధించి ఆర్మీ జనరల్ డ్యూటీ విభాగంలో ఉద్యోగాలు సాధించారు. ఈసందర్భంగా శనివారం సిరికొండల మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ కులచారి యువకులను కలిసి అభినందించి, సన్మానించారు. నాయకులు రాజేష్, రాజేశ్వర్, రాజేశ్వర్ రెడ్డి, రంజిత్, శంకర్ పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే నిర్మాణ వ్యయాలు పెంపు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: కమీషన్ల కోసమే అభివృద్ధి పనుల నిర్మాణ వ్యయాలను పెంచుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ ఆరోపించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అండదండలతో నాయకులు, ప్రజాప్రతినిధులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులకు భద్రత లేకుండా పోయిందని, మేయర్ భర్త, ఇతర బీఆర్‌ఎస్ నాయకులు అధికారుల విధులకు అడ్డుపడుతూ, ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గణేష్ గుప్తాకు కమీషన్లపై ఉన్న ధ్యాస పాలనపై లేకుండా పోయిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే నొక్కేసిన ప్రతి పైసాను కక్కిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వామి యాదవ్, నారాయణ యాదవ్, యెండల సుధాకర్, నాగరాజు, శివప్రసాద్, రషీద్, శివప్రసాద్, నరేందర్, బాలకృష్ణ, కృష్ణ, రాహుల్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు పురస్కారాల ప్రదానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని గీతాభవన్‌లో శనివారం తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కళాకారులకు పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమానికి వీపీ చందన్ రావు అధ్యక్షత వహించగా, కవి తోగర్ల సురేష్‌కు సాహితి మిత్ర అవార్డు, డాక్టర్ కాసర్ల నరేష్‌కు సాహితి రత్న అవార్డులను అందజేశారు. అలాగే మల్లేష్ బాలిస్టు, శ్రీమన్నారాయణ చారి, విఠల్‌మూర్తి, పురాణ అజయ్‌కుమార్, కేవీ రమణాచారి, సిర్పలింగం, డాక్టర్ శ్రీనాథ్, కంటిపుడి విజయ్‌కుమార్, అల్లాడిరాజిలను ఘనంగా సన్మానించారు. దారం గంగాధర్, సూరారం శంకర్, చంద్రశేఖర్, కొప్పుల వెంకట్వేర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రం శివారులోని ప్రెసిడెన్సీ ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం స్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ కిరణ్‌కుమార్, విద్యాశాఖ ఏసీ విజయభాస్కర్, సీఏ అంబ్రిష్, కాకతీయ సాండ్ బాక్స్ సీఈఓ మనీష్ జైస్వాల్ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. అంతకుముందు క్రీడా విభాగాల్లో జాతీయస్థాయిలో ఎంపికైన పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్విడి చ్-2023 ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠశాల చైర్మన్ సమంత, ప్రిన్సిపాల్ పవన్‌కుమార్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



ధర్పల్లి: మండలంలోని కేశరం గ్రామంలో నూతనంగా నిర్మించిన వీర హనుమాన్ ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా విగ్రహాలకు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

అనంత పద్మనాభస్వామికి డోలారోహణం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఏ) గ్రామంలో శనివారం అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి డోలారోహణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి రైతులే గుణపాఠం చెబుతారు



అంక్సాపూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి

వేల్పూర్: యాసంగి పంటలకు కరెంటు సరఫరా చేయకుండా మోసగిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వానికి రైతులే తగిన గుణపాఠం చెబుతారని బాల్కొండ నియోజకవర్గ బీజేపీ నాయకుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. కరెంటు కోతలకు నిరసనగా మండలంలోని అంక్సాపూర్‌లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు 14వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటే కేవలం 4 వేల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చే విద్యుత్‌కు బకాయిలు సీఎం కేసీఆర్ చెల్లించలేదని, అందుకే విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. నాయకులు నర్సింహారెడ్డి, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, మల్కన్నగారి మోహన్‌రెడ్డి, ఏలేటి రమేశ్‌రెడ్డి, గాదెపల్లి రమేశ్, కొట్టాల మాల్లారెడ్డి, రవి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

రుద్రూర్(కోటగిరి): కోటగిరి మండలకేంద్రంలోని సాక్షి రిపోర్టర్ హంగర్గా గంగాధర్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందాడు. దీంతో శనివారం బాధిత కుటుంబాన్ని ముదిరాజ్ రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం నాయకులు పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని నీలకంఠం ముదిరాజ్ భరోసా ఇచ్చారు. గంగాధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆలయానికి విరాళం

రుద్రూర్: బాన్సువాడ మండలం పోచారం తండాలో నూతనంగా నిర్మించనున్న ఆలయంలో రామ్‌రావ్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు శనివారం చందూర్ జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ అంబర్‌సింగ్ రూ.10వేల విరాళాన్ని అందచేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులకు పాదసేవ

నవీపేట: మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శనివారం తల్లిదండ్రుల కృతజ్ఞత పూజోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి, పాదపూజ చేశారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఎస్సై రాజారెడ్డి, ఎంఈవో గణేష్‌రావ్, కరస్పాండెంట్ హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రుద్రూర్: కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలోని రమేష్ ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడగా.. శనివారం పీసీసీ డెలిగేట్ , రాష్ట ఎంపీటీసీల ఫోరం మాజీ కన్వీనర్ యలమంచిలి శ్రీనివాస్ బాధితుడిని పరామర్శించారు.చికిత్స నిమిత్తం రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నాయకులు వలియొద్దిన్, పీర్యా నాయక్, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, సురేష్, హన్మంత్‌రావు ఉన్నారు.

విద్యార్థినికి చేయూత

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాడవేడి నవ్యశ్రీ అనే విద్యార్థిని చదువుకు ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌కుమార్ శనివారం భరోసా ఇచ్చారు. ఎమ్మెస్సీ న్యూట్రిషన్ కోర్సు చదువుతున్న ఆమెకు ల్యాప్‌టాప్ కొనిస్తానని హామీ ఇచ్చారు.

పండిత్ దీన్‌దయాళ్‌కు ఘన నివాళి



ఆర్మూర్‌టౌన్: బీజేపీ సిద్ధాంత కర్త పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు బీజేపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. శనివారం దీన్‌దయాళ్ వర్ధంతి సందర్భంగా ఆర్మూర్, మోర్తాడ్‌లో ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దీన్‌దయాళ్ 'ఏకాత్మతా మానవతావాదం' సిద్ధాంతాన్ని రూపొందించారని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో కాషాయ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోదీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. బీజేపీ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు



సత్యానంద్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

నిజామాబాద్ సిటీ: చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా టీఎస్ యూటీఎఫ్(తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు సత్యానందును పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని, అన్యాయమని ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. జీవో 317 ద్వారా ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను తమ స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బాధితులు శనివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు సత్యానంద్‌ను హైదరాబాద్‌కు వెళ్లకుండా శనివారం ఉదయం ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, స్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు కేటాయించే వరకు పోరాటం ఆగదని సంఘ నాయకులు పేర్కొన్నారు.

స్ఫూర్తిదాయకం 'తెలంగాణ దారి దీపాలు'



కార్యక్రమంలో పాల్గొన్న కవులు, రచయితలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): 'తెలంగాణ దారి దీపాలు' పుస్తకం భవిష్యత్ తరాలకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉపయుక్తమైనదని కవి నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని నర్సింగ్‌పల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం 'తెలంగాణ దారి దీపాలు' మొదటి సంచిక పరిచయ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి సారథి డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'తెలంగాణ దారి దీపాలు' గ్రంథంలో జిల్లాలోని మహనీయుల జీవితాలను గ్రంథస్తం చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తిదాయకమవుతుందన్నారు. గౌరవ అతిథి ఆకాశవాణి సంచాలకులు సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ.. ఈ దారి దీపాలు పుస్తకం ఎంతో ఉపయోగకరమని అభినందించారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. మనుషులలో నిమంచిని గుర్తించడం, త్యాగ గుణాన్ని విస్తరింపచేయడం చరిత్ర లక్షణమని అన్నారు. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. పుస్తకం తీసుకురావడానికి సహకరించిన సౌజన్యమూర్తి సాగర్ సిమెంట్స్ ఎండి డాక్టర్ ఆనంద్‌రెడ్డి, వ్యాసకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నరాల సుధాకర్, సాయిబాబు, వీపీ చందన్‌రావు, దారం గంగాధర్, తొగర్ల సురేశ్ పాల్గొన్నారు.

నిరుద్యోగులపై చిన్నచూపు సరికాదు



మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు

నవీపేట: రాష్ట్రంలోని నిరుద్యోగులపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో శనివారం నిర్వహించిన 'ప్రజా గోస-బీజేపీ భరోసా' సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించలేని సీఎం, కనీసం నిరుద్యోగభృతి అయిన ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన సీఎం దేశాన్ని ఎలా ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. నాయకులు వడ్డెపల్లి శ్రీధర్, సర్పంచ్ ద్యాగ సరిన్, ఆనంద్, రామకృష్ణ, నాగేశ్వర్‌రావ్, సుదర్శన్, శ్రీకాంత్, కిషన్, భూషన్, రాజు, కాంతారావ్ పాల్గొన్నారు.

గురుకులం తరలించడాన్ని మానుకోవాలి

ఆర్మూర్‌టౌన్: పెర్కిట్‌లోని జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల తరలింపు మానుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జీవీ నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్మూర్ నుంచి నిజాబామాద్ రూరల్ నియోజకవర్గంలోని మునిపల్లి గ్రామంలోకి తరలించేందుకు నిర్ణయించినట్లు తెలిసిందన్నారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్పందించి అందరికి అందుబాటులో ఉన్న విద్యాసంస్థను తరలింపును కలెక్టర్‌తో మాట్లాడి ఆపాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,400	వెండి (కిలో)	71,500
22 క్యారెట్స్	53,835	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	25	క్యాప్సికం	40	60
బెండకాయ	50	70	గాజరుగడ్డ	20	40
బీరకాయ	50	60	పచ్చిమిర్చి	20	40
దొండకాయ	30	50	దోసకాయ	30	50
జిర్నికాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	50	గోబిపువ్వు	25	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	50	గోరు చిక్కుడు	45	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- అమిగోస్-10.30,1.30,4.30 7.30,10.30
స్క్రీన్-2- పఠాన్(హిందీ)-4.30,10.30 మైఖేల్ -7.30
స్క్రీన్-3- పఠాన్(హిందీ)-1.30 వసంత కోకిల-4.40 రైటప్ పద్మభూషణ్ -7.40,10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- అమిగోస్-10.30,1.30,4.30 7.30,10.30
స్క్రీన్-2 - రైటర్ పద్మభూషణ్-11.25, 2.05, 8.00,10.40 పఠాన్-(హిందీ)-4.45
స్క్రీన్-3- పఠాన్-(హిందీ)-12.35,6.45 10.00 పాప్‌కార్న్-(తెలుగు)-3.50
స్క్రీన్-4- ఇట్స్ పూరి లవ్(తెలుగు)-10.50 చెడ్డి గ్యాంగ్-1.40 వాల్తేరు వీరయ్య -4.35 వసంత కోకిల-7.55
దిల్‌వాలే దుల్హనియా లేజాయింగే -(హిందీ)-10.40

దేవి	అమిగోస్
నటరాజ్	పఠాన్ (హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ఐపీఎల్
విజయ్	వసంత కోకిల